సాక్షి 24|7

తూర్పుగోదావరి

సోమవారం 1-1-2018



సాక్షి క్లాసిఫైడ్స్



FURNISHINGS



Wanted

■ప్రముఖ SPBM Govt (R) సంస్థ నందు పర్మినెంట్‌గా పనిచేయుటకు 7th, 10th, ITI, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్నవారు కావలెను. Age : 18 to 25 సం॥లోపు. Sal: 5,000 to 15,000. నో ఫ్రీజు. రూం ఫ్రీ. సంప్ర॥ 78938 33149 [R-980623]

■RJYలో హాస్టల్‌లో పనిచేయుటకు ఏ బాదరబందీ లేని స్త్రీ వార్డెన్లు, వంట మనుషులు కావలెను. జీతం + వసతి + భోజనం. ఎర్త్ ఇన్ యాక్షన్. H.No.107, మున్సిపల్ కాలని, 73860 96289 [R-11004]

■నిడదవోలులోని మానసిక వికలాంగుల పాఠశాలలో పనిచేయుటకు వార్డెన్స్ (స్త్రీలు) టీచర్స్, ఆయాలు అడ్మినిస్ట్రేటర్ కావలెను. సంప్ర : 94933 08199, 6281704979. [P- 5348]

■కంప్యూటర్ టైపింగ్ వర్క్ M.S.Word లో టైప్ చేయాలి నెలకు అత్యధిక సంపాదన. మీ వద్ద కంప్యూటర్ ఉంటే చాలు srsbpokp@gmail.com ఫోన్: 7416729856. [H-695188]

■స్పాట్ జాయినింగ్ ! మీ జిల్లాలోని ప్రముఖ LTD కం.లో సూ॥వైజర్స్, టీమ్‌లీడర్స్, హెల్పర్స్ కావలెను.జీ:12,500/- -18,500/-+OT, రూం+మీల్స్‌ఫ్రీ. Qly:8th+ఆపైన. సంప్ర :J.K. ఎంటర్‌ప్రైజెస్, ప్లాట్ 142/బి, మైత్రినగర్, మియాపూర్.8374639850, 9533412563. [H-695916]

■రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పనిచేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/- బోనస్ 2 వేలు రూం+బో॥ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

WANTED LANDS

■స్థలములు కావలెను. Wanted Lands సంప్ర॥ 7060155247, 8449459755 [G-607]

Services

GOLD FINANCE

■బ్యాంకుల/ప్రైవేట్ సంస్థల నుండి అన్ని రకాల లోన్స్ మరియు గోల్డ్ లోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. సం॥ 7060175010, 7060156940 [C-885023]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-15094]

TOURS & TRAVELS

■ఛార్‌దామ్ యాత్ర : 1) 5-5-18, 2) 18-5-18 కేధార్‌నాథ్, బద్రీనాథ్, ఢిల్లీ టూరు -16 రో॥ 1కి: 18,995/-, అమర్‌నాథ్ యాత్ర: 3-7-18,17రో॥ 1కి:20,495/- 9811196863, [NA-8557]

MUSIC

■గాత్రం, వీణ, ఫ్లూట్, వయోలిన్, కీబోర్డు, గిటార్, తబల, రిధమ్ ప్యాడ్స్, జాజ్ డ్రమ్స్ నేర్పబడును. cont: SPS మ్యూజిక్ అకాడమీ దానవాయిపేట, రాజమండ్రి. 94414 48920. [R-10909]

Education

COMPUTERS

■ కంప్యూటర్ నాలెడ్జ్ ఉండి, సర్టిఫికెట్స్ లేని వారు DCA మరియు PGDCA వంటి కోర్సుల సర్టిఫికెట్స్ కొరకై మమ్మల్ని సంప్రదించవచ్చును. సైబర్ వరల్డ్ రాజమండ్రి. 94907 42049 [R-980628]

Real Estate

స్థలం అమ్మకం

రాజమండ్రి మోరంపూడి సెంటర్ నుండి 6 కి.మీ దూరంలో ఉన్న పుణ్యక్షేత్రం గ్రామంలో 800 చ॥గ॥లలో షెడ్ మరియు 900 చ॥గ॥లు ఖాళీ స్థలంతో మొత్తం 1700 చ॥గ॥లు 75 HP కరెంట్‌తో గోడౌన్/ఫ్యాక్టరీకి పనికి వచ్చే స్థలం అమ్మకంనకు కలదు.
సెల్ : 9963337777 7680907629

PLOT FOR SALE

■రాజమండ్రి-కవలగొయ్యి నందు 435 చ॥గ॥ (E&W) రెండు రోడ్లు కలిగి ఉన్న స్థలం, విడిగా గాని మొత్తంగా గాని అమ్మకం. (నోబ్రోకర్స్) సంప్ర॥ 94408 51377 & 81436 24444 [R-1305]

FLAT FOR SALE

■రాజమండ్రి రాజా థియేటర్ వద్ద P&Tకాలనీ నందు అపార్ట్‌మెంట్‌లో 2B/R ఫ్లాట్ అమ్మకం. (నోబ్రోకర్స్) సంప్ర॥ - 94939 67927 & 92466 57576 [R-1304]

LAND FOR SALE

■రాజమండ్రి పరిసర ప్రాంతాలలో స్థలాలు ఇల్లు, అపార్ట్‌మెంట్ ప్లాట్స్, పొలములు అమ్మబడును / కొనబడును. శ్రీగోపాల్ - 92466 57576 & 94939 67927. [R-1252]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

దేవాదాయ శాఖ ఆర్‌జేసీ వేండ్ర త్రినాథరావు



సంస్థానం స్వామీజీ యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఆర్‌జేసీ త్రినాథరావు

పిఠాపురం: దేవాదాయ ధర్మాదాయ శాఖ స్వాధీనం చేసుకున్న పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని దేవాదాయ శాఖ ఆర్‌జేసీ వేండ్ర త్రినాథరావు తెలిపారు. ఆయన ఆదివారం సంస్థానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థానంలో శ్రీపాద వల్లభుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన పీఠాధిపతి సజ్జనగడ్డ రామస్వామిని కలుసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సంస్థానంలో గోశాల ఉచిత భోజన శాలలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా సంస్థానం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికల ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్తుల స్వాధీన పక్రియ పూర్తి కావాల్సి ఉందని, అన్ని పనులు పూర్తయ్యాక సంస్థానం అభివృద్ధి కార్యకమాలు ప్రారంభిస్తామన్నారు. ఈయన వెంట ఈఓ చందక దార బాబు తదితరులున్నారు.

ఏపీఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

ధవళేశ్వరం: ఏపీఎన్జీవో ధవళేశ్వరం శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఇరిగేషన్ ఎస్ఈ ఎన్ కృష్ణారావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉద్యోగులందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో ధవళేశ్వరం శాఖ అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు, కార్యదర్శి బి.లక్ష్మణుడు, సహాధ్యక్షుడు ఎస్. సత్తిరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పి. రాజబాబు, ధవళేశ్వరం శాఖ ఉపాధ్యక్షులు పీఎస్ శేషుకుమార్, ఎం.ధర్మేంద్ర, ఎన్వీ రావు పాల్గొన్నారు.

రేపటి నుంచి లేపాక్షి ఎగ్జిబిషన్

రాజమహేంద్రవరం కల్చరల్: ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థకు చెందిన లేపాక్షి నగరశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు రాజమహేంద్రవరంలోని దానవాయిపేట తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో లేపాక్షి హస్తకళల, చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభమవుతాయి. లేపాక్షి నగర శాఖ మేనేజర్ షేక్ సిరాజుద్దీన్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ వివరాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్ ప్రదర్శనను ప్రారంభిస్తారని, ఈ నెల13వ తేదీ వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందన్నారు.

సాక్షి 24|7
తూర్పుగోదావరి సోమవారం 1-1-2018



2017కు వీడ్కోలు చెబుతూ 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం రాత్రి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. రాజమహేంద్రవరం, కాకినాడ నగరాల్లో పలు హోటళ్లలో సందడి చేశారు.

పాత వత్సరమా... నీకు తెలియందేముంది!
పాలకుల దౌర్జన్యం ... ప్రశ్నించడమే నేరం
అడుగడుగునా అవినీతి ... కానరాని పాపభీతి
ఆక్రమణల పర్వంతో అంతా తమదేనంటూ
ఇందుగలడందులేరని సందేహం లేకుండా
ఎందెందు వెదకినా అందందే ప్రత్యక్షం
కొత్త వత్సరానికి గుదిగుచ్చి చెబుతావని
వీడ్కోలు సమయంలో గుర్తు చేస్తున్నాంగానీ..
ప్రత్యక్ష సాక్షివి నీవు ... ప్రత్యేకంగా నీకు చెప్పాలా...

కొత్త వత్సరమా... ఇదే మా ఆహ్వానం
వెళ్లిపోతున్న మీ స్నేహితుడి వద్ద
అన్నీ తెలుసుకొనే అడుగిడుతున్నావు కదూ...
గత ఏడాదంతా సంక్షేమం ముసుగులో సంక్షోభం
ఈ ఏడాదైనా అందిస్తావుకదా పసందు
చేస్తావు కదూ కనువిందు...
జగమంత కుటుంబం కావాలని..
'రాజ' యోగం పట్టాలని...
ఆశిస్తున్నాం... అభిలషిస్తున్నాం...

ఇదే మా ఆహ్వానం

2018ని స్వాగతిస్తూ కడియం పల్ల వెంకన్న నర్సరీలో ఆకట్టుకున్న మొక్కల కూర్పు



పాత సంవత్సరం ముగింపు వేళ..

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

పాత సంవత్సరం ముగింపు రోజుల్లో విషాదం నెలకొంది. గోకవరం మండలం సింగారమ్మచింత సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.

- వివరాలు 7లో



4న కలెక్టరేట్ ముట్టడి



- వివరాలు 4లో

ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం



- వివరాలు 7లో

నూతన ఉత్తేజాన్ని నింపుతూ...

2018

- కొత్త సంవత్సరంలో మరిన్ని సంస్కరణలతో ముందుకు..
- 'సాక్షి'తో జిల్లా అధికారులు

- వివరాలు 10లో

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

మత్స్యకారుల సమస్యలపై 4న కలెక్టరేట్ ముట్టడి

కాకినాడ రూరల్: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీని తక్షణం అమలు చేయాలంటూ ఈ నెల 4వ తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కర్రి చిట్టిబాబు వివరించారు. ఆదివారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చుతామన్న టీడీపీ ప్రభుత్వం మత్స్యకారుల సమస్యలపై పట్టించుకోవడంలేదని, మత్స్యకారులు సమస్యలను ఎదుర్కొంటున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సమస్యలపై స్పందించకపోతే సరైన గుణపాఠం చెబుతామని చిట్టిబాబు స్పష్టం చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో మత్స్యకార నాయకులు కర్రి నారాయణరావు, మల్లాడి రాజేంద్ర ప్రసాద్, విశ్వనాధపల్లి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మత్స్యకార నాయకులు

రవాణాశాఖ ఉద్యోగుల సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

బాలాజీచెరువు: రాష్ట్ర రవాణాశాఖ ఉద్యోగుల సంఘ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ఆదివారం కాకినాడలో నిర్వహించారు. ఏపీ ఎన్జీఓ అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం, జోన్–2 కార్యదర్శి, కాకినాడ సిటీ యూనిట్ కోశాధికారి కేవీఎన్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎం.రవిచంద్ర, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాలు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రులు యనమల, నిమ్మకాయల చినరాజప్ప

రేపటి నుంచి క్రీడా జన్మభూమి

బాలాజీచెరువు (కాకినాడసిటీ): జిల్లాలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో మంగళవారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకూ నిర్వహిస్తున్న జన్మభూమిలో భాగంగా క్రీడా జన్మభూమి నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీఓ సయ్యద్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ స్థాయిలో 2న వాలీబాల్, 3న కబడ్డీ, 4న ఖోఖో, 5న అథ్లెటిక్స్ (50మీ,100మీ), బాలికలకు ప్రత్యేకంగా తొక్కుడు బిళ్లలు, స్కిపింగ్, త్రోబాల్, బాలురకు కోతికొమ్మచ్చి, గోలీల ఆటలు, మండల స్థాయిలో 6న కబడ్డీ, 7న 5కే రన్, 8న ఖోఖో, 9న వాలీబాల్, 10న అథ్లెటిక్స్ నిర్వహిస్తున్నామన్నారు. క్రీడా జన్మభూమిలో భాగంగా జనవరి 7న రాజమహేంద్రవరంలో 2 వేల మందితో జన్మభూమి 5కే రన్ నిర్వహిస్తున్నామని, వివిధ క్రీడా సంఘాలు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అమలాపురం జైలు ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా రామానాయుడు

కాకినాడ లీగల్: అమలాపురం ఇన్‌చార్జ్ జైలు సూపరింటెండెంట్‌గా గని రామానాయుడును నియమిస్తూ కోస్తాంధ్ర జైలు శాఖ డీఐజీ ఐ.శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. అమలాపురంలో సబ్‌జైలు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ ఆదివారం ఉద్యోగ విరమణ చేయడంతో రామానాయుడు ఇన్‌చార్జిగా నియమితులయ్యారు.



రామానాయుడు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	13,000 – 13,200
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	13,000
గటగట (వెయ్యి)	9,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12,000
గటగట (వెయ్యి)	8,000
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	12,500–13,000
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	12,500–13,000
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,700
ఒక కిలో	210

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు, రూ.50 గదులు, రూ.100 గదులు, రూ.500 గదులు– ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.



ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్

వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20 కౌంట్	660	48–50 ||	370
22 ||	600-580	52 ||	350
25 ||	520	53–60 ||	330
26-30||	440	62 ||	320
32-35||	420	63–70 ||	300
36-40||	415	72 ||	290
42-45||	390	73–80 ||	280
46–47 ||	380	93–100 ||	240

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	400
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	80	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	400
చక్కెరకేళీ (ఎరుపు)	200	500

అన్నవరం సమాచారం



సత్యదేవుని ఆలయానికి సోమవారం విచ్చేసే భక్తులకు స్వామివారి ఉచిత దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అర గంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 20, ఇతర సత్రాలలో 50 గదులు ఖాళీ ఉన్నాయి. స్వామివారిని ఆదివారం ఎనిమిది వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 696 జరిగాయి. 12 మంది భక్తులు సత్యదేవుని నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. సత్యదేవుని నిత్యాన్న దాన పథకానికి రూ.62 వేల విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.ఎనిమిది లక్షల ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నెంబర్:
08868–239999
రిసప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

బుల్లితెర


W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్




మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్కైఫాల్
రా.09.00 ద రెవెనెంట్



హెచ్‌బీవో
ఉ.06.00 ట్రెసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 30.8° / కనిష్టం : 19.7°

నేడు : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘా వృతం కావచ్చు. పగలు పొడిగా ఉంటుంది.
గరిష్టం : 30 డి. కనిష్టం : 20 డి.

రేపు : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం కావచ్చు. నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 30 డి. కనిష్టం : 20 డి.

బుధవారం : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం మేఘా వృతం కావచ్చు. పగలు పొడిగా ఉంటుంది. రాత్రి నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 31 డి. కనిష్టం : 21 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.

విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002

- ఆ ప్రాంత వాసుల ఆవేదన
- ఆకుల వీర్రాజు ఆధ్వర్యంలో రచ్చబండ

నక్కలగూడెంలో నివసించేదెలా?

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): కనీస సదుపాయాలు లేకుండా నక్కలగూడెంలో ఎలా నివసించాలని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రోడ్లు, డ్రైన్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ పరిధి 27వ డివిజన్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ ఆకుల వీర్రాజు ఆధ్వర్యంలో రచ్చబండ నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం జరిగిన రచ్చబండలో ప్రజలు తమ సమస్యలు వివరించారు. నక్కల గూడెంకు ఆనుకుని ఉన్న ప్రధాన డ్రైనేజీలో సిల్ట్ తీయకపోవడంతో మురుగు ముందుకు వెళ్లడం లేదన్నారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా సొంతిల్లు మంజూరు కాలేదన్నారు. అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు కాలేదన్నారు. ఆకుల వీర్రాజు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాల పథకాలతో అన్ని వర్గాలకూ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మింది నాగేంద్ర, నాయకులు సబ్బెళ్ల విజయదుర్గారెడ్డి, రొక్కం వంశీ, కారపురెడ్డి కోటరాజు, వీవీ రమణరాజు, జి.మణి, గాడి కన్నారావు, వెంపట బాబ్జీ, శీరపు శ్రీనివాస్, కేవీ రాజు, పడమటి కామరాజు, కురుమళ్ల ఆంజనేయులు, బొబ్బిలి భాస్కరరావు పాల్గొన్నారు.


రచ్చబండలో మాట్లాడుతున్న ఆకుల వీర్రాజు

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

రాజమహేంద్రవరం సిటీ: పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి అన్నారు. ఆదివారం 6వ డివిజన్ అన్నపూర్ణమ్మపేట వీధుల్లో ఆదిత్య డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కలిసి స్వచ్ఛక్షణ్ లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు ర్యాలీ నిర్వహించారు. మురుగు కాల్వల్లో నీరు నిల్వలేకుండా చూడాలని, సెప్టిక్ ట్యాంక్ గొట్టాలకు దోమలు నెట్‌లు ఏర్పాటు చేయాలన్నారు.


పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అలరించిన సంధ్యాగాత్రం

రాజమహేంద్రవరం కల్చరల్: సంగీత లహరి ఆధ్వర్యంలో దానవాయిపేటలోని పాండురంగస్వామి ఆలయంలో ఆదివారం పురంధరదాసు కీర్తనల బృంద గాన పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన అవధానుల సంధ్య గాత్రకచేరీకు కొక్కొండ తారక సుబ్బరాయన్ వయొలిన్, వి.వెంకటేష్ మృదంగ సహకారాలు అందించారు. నిర్వాహకులు మద్ది ఈశ్వర కుమార్, యోగీష్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 11,12లో...

జనవరి 1 2018



కడియం నర్సరీలో నూతన వేడుకలకు స్వాగతం పలుకుతూ..



కాకినాడలో యువతుల కేరింత






ఎన్నో ఆశలు.. ఎన్నెన్నో అనుభూతులు మరెన్నో ఆచరణలు.. ఇలా పాత సంవత్సరం ముగిసింది.. కొత్త సంవత్సరం ఆహ్వానం పలుకుతోంది. ఈ కొత్త బాగుండాలని.. పాతను మించి బాగా ఉండాలని కోరుకుంటూ.. నవోత్సాహంతో నూతన ఏడాదికి స్వాగతం పలికారు జిల్లా వాసులు.. నూతన సంవత్సర వేళ కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు సాగేందుకు సిద్ధమయ్యారు. గత జ్ఞాపకాలను మదినిండా దాచుకుంటూనే.. నూతన ఆవిష్కరణలు, ప్రణాళికలతో దూసుకుపోయేందుకు సై అంటున్నారు.

క్లిక్కురిసిన ఆనందం

కాలగమనంలో మరో ఏడాది కలిసిపోయింది. నవ్యమైన 2018 క్యాలెండర్‌లో తొలిపేజీ గోడపై తెరుచుకుంది. ముగిసిన సంవత్సరంలో ఎన్నో అనుభవాలూ, అనుభూతులు, జ్ఞాపకాలు. ఆ మధురస్మృతులను గుర్తు చేసుకునేలా 'సాక్షి' సెండ్ ఇట్.. షేర్ ఇట్ పేరుతో ఇచ్చిన పిలుపునకు పాఠకులు స్పందించారు. గతేడాది వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో పలువురు సరదాగా తీయించుకున్న సెల్ఫీ ఫొటోలివీ..



తనికెళ్ల భరణితో దేశంశెట్టి తరుణ్



హీరో ఆదితో చిలుకూరి శ్రీనివాస్



సినీ గీత రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రితో అకొండి ప్రభాకర శాస్త్రి



ఉప రాష్ట్రపతితో స్వర్ణజ



సూరంపాలెం ఆదిత్య కళాశాలలో హీరో నిఖిల్‌తో వంగల మృదుల అండ్ ఫ్రెండ్స్



రాంచరణ్ తేజతో పృథ్వీరాజ్



సుద్దాల అశోకతేజతో విద్యా సామాజిక కార్యకర్త పెద్దిరాజు



దంగల్ సినిమా డైరెక్టర్ నితీష్ తివారీతో



హీరో విజయ దేవరకొండతో పెద్దింటి కృష్ణ వంశీ



దర్శకుడు వీవీ వినాయక్‌తో మణికంఠ





దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డితో మంజు ప్రియారెడ్డి, వెంకట రామారెడ్డి

పాత సంవత్సరం ముగింపు వేళ..

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి



సంఘటన స్థలంలో ప్రమాదానికి గురైన బైక్ (అంతరచిత్రం) 1) సంఘటన స్థలంలో గెడ్డం కిశోర్ మృతదేహం 2) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆదిత్య

గోకవరం (జగ్గంపేట): పాత సంవత్సరం ముగింపు రోజుల్లో విషాదం నెలకొంది. గోకవరం మండలం సింగారమ్మచింత సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన ఏజు ఆదిత్య(16), గెడ్డం కిషోర్ (18), మందా రవి బైక్‌పై శనివారం రాత్రి జగ్గంపేట వైపు నుంచి గోకవరం వైపు వస్తుండగా సింగారమ్మ చింత సమీపంలో మల్లవరం జంక్షన్ వద్ద అదుపు తప్పి చెట్టును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆదిత్య, కిషోర్‌లు అక్కడికక్కడే మృతి చెందగా బైక్ నడుపుతున్న రవి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న గోకవరం ఎస్సై టి.వెంకటసురేష్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని 108 వాహనంలో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అలాగే మృతదేహాలకు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. మృతులు ఆదిత్య, కిశోర్‌లు ఇంటర్మీడియట్ చదువుతున్నారని, గాయపడిన రవి పెయింటింగ్ వర్క్ చేస్తున్నట్టు తెలిసింది. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం

◆ దేవాదాయ మంత్రి పైడికొండల
◆ ఘనంగా రుద్ర యాగ మహోత్సవాలు



కేశనకుర్రులో రుద్రయాగంలో పాల్గొన్న మంత్రి మాణిక్యాలరావు, ఎమ్మెల్యే బుచ్చిబాబు

ఐ.పోలవరం:

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా సహకరిస్తానని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. కేశనకుర్రులో జరుగుతున్న రుద్రయాగంలో ఆయన ఆదివారం పాల్గొని పూజలు చేశారు. వ్యాస భగవానునిచే ప్రతిష్టించబడిన ఉమా సమేత వ్యాసేశ్వరస్వామి ఆలయంలో 11 రోజుల పాటు నిర్వహించే శ్రీరుద్ర మహాయాగం ఆదివారం పదో రోజు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాణిక్యాలరావుకు, స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు ఆలయ మర్యాదలతో గ్రామస్తులు, అధికారులు స్వాగతం పలికి యాగ విశిష్టతను తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతో మహిమగల ఈ పుణ్యక్షేత్రంలో ఇటువంటి యాగాలు జరగడం ఆనందం అని, శివారు ప్రాంతం అయినా ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం హర్షణీయమన్నారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మరో పుణ్యక్షేత్రం మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయ పలు అభివృద్ధి పనులకు అధికారులచే ప్రతిపాదనలు సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రుద్ర యాగాన్ని భీమవరానికి చెందిన యీవని వెంకటరామచంద్ర సోమయాజి ఘనపాఠి, మచిలీపట్నానికి చెందిన యాగ బ్రహ్మ రాళ్లపల్లి వేంకటేశ్వర శాస్త్రిల సారధ్యంలో నిర్వహిస్తున్నారు. ఉదయం ఏకాదశ రుద్ర కలశావాహనము, మహాన్యాస పూర్వక ఏకాదశ శ్రీరుద్ర కలశాభిమంత్రణము, రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, రుద్ర క్రమార్చన, అధ్యాత్మిక ప్రవచనాలు జరిగాయి. ఈ పూజల్లో ఎమ్మెల్యే బుచ్చిబాబు పాల్గొని స్వామి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ మంత్రి మాణిక్యాలరావును, ఎమ్మెల్యే బుచ్చిబాబును సత్కరించారు. ఈ సందర్భంగా ఈ పూజలు తిలకించేందుకు వచ్చిన భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. వీరి వెంట వి.సూర్యనారాయణ రాజు, జంపన బాబు తదితరులు పాల్గొన్నారు.





కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..

Praja Sankalpa Yaatra



నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.



సంఘ మిత్రల సమస్యలు వింటూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామక
వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు





ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





...రణం చేస్తున్న



అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి



ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె

మహ్మద్ ఫరూక్ హత్య ప్రభుత్వ వైఫల్యమే

- రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతి భద్రతలు
- రావులపాలెం జాతీయ రహదారిపై ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



రావులపాలెంలో జాతీయ రహదారిపై శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

రావులపాలెం (కొత్తపేట):

ప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, దీనికి రాజమహేంద్రవరంలో జరిగిన ముస్లిం మత పెద్ద మౌజన్ మహ్మద్ ఫరూక్ హత్యాకాండే నిదర్శనమని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. డిసెంబర్ 28 అర్ధరాత్రి సంఘ విద్రోహులు ఫరూక్ హత్య చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం రాత్రి రావులపాలెంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో హైవేపై కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళావెంకట్రావు సెంటరులో జాతీయ రహదారిపై రాస్తాకోరో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ కులాలు, మతాల మధ్య విద్వేషాలు పెంచేందుకు సంఘ విద్రోహులు ఈ చర్యకు పాలప్డారని అభివర్ణించారు. కర్రలతో మసీదులోనే అతి కిరాతకంగా కొట్టి చంపడమే కాకుండా పవిత్ర ఖురాన్, మత గ్రంథాలను తగులబెట్టి పవిత్రమైన మసీదులోనే మలమూత్ర విసర్జన చేయడం హేయమైన చర్య అని ఇది ముస్లింల మనోభావాలను కించపరిచేలా ఉందన్నారు. సాక్షాత్తూ హోంమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఉన్న జిల్లాలోనే ఇంతటి ఘాతుకం జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఈ ఘటనను అన్ని కులాలు, మతాలవారు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఒక ఖురాన్ దగ్ధం చేస్తే వంద ఖురాన్లు పంపిణీ చేస్తామనే నినాదంతో శుక్రవారం ముస్లింలు చేపట్టే కార్యక్రమంలో ఖురాన్లు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, ఎంపీపీ కోట చెల్లయ్య, జడ్పీప్రతి పక్షనేత సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎంపీపీ దండు సుబ్రమ్మణ్యవర్మ, ఎంపీటీసీ సభ్యులు కొండేపూడి రామకృష్ణ, బొక్కా ప్రసాద్, జిల్లా కార్యదర్శి గొలుగూరి మునిరెడ్డి, మండల కన్వీనర్లు దొమ్మేటి అర్జునరావు, తమ్మన శ్రీను, కోనాల రాజు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు అప్పారి విజయ కుమార్, కముజు సత్యనారాయణ, అనే వెంకన్న, పువ్వుల గంగాధరం పులగుర్త రామారావు, మసీదు ప్రెసిడెంట్ రియాజ్ పాషా, షేక్ వల్లీబాబు, మీరా వల్లిమస్తాన్, సుబాని,ఖయ్యూమ్, జహంగీర్, వలీ తదితరులు పాల్గొన్నారు.

నూరాని మసీదును సందర్శించిన ఇంటిలిజెన్స్, సీఐటీ డీజీలు

మౌజన్ హత్య కేసులో కానరాని పురోగతి

రాజమహేంద్రవరం రూరల్: మౌజన్ మహ్మద్ ఫరూక్ హత్యకు గురైన లాలాచెరువులోని నూరాని మసీదును ఇంటిలిజెన్స్, సీఐడీ డైరెక్టర్ జనరల్ ఏబీ వెంకటేశ్వరరావు, ద్వారకా తిరుమల రావు సందర్శించారు. హత్య జరిగినప్రదేశం, పరిసరప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసంఘటనకు సంబంధించి, మౌజన్ హత్య తీరును ఆరా తీశారు. వారి వెంట అర్బన్ ఎస్పీ రాజకుమారి, సీఐడీ ఉన్నతాధికారులు ఉన్నారు. కాగా మౌజన్ హత్య జరిగి మూడు రోజులు గడుస్తున్నా దర్యాప్తులో పురోగతి కనిపించడం లేదు. విజయవాడ నుంచి ఉన్నత స్థాయి క్లూస్ బృందాలు, ఫోర్సెనిక్ డిటెక్టివ్ బృందాలు ప్రయత్నించినా ఆధారాలు లభ్యం కాకపోవడం గమనార్హం. హత్యకు ఉపయోగించిన దుడ్డు కర్రపై కనీసం వేలిముద్రలు లభించకపోవడంతో పోలీసు అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ కేసును ఎలా చేధించాలో పోలీసులకు అంతు పట్టడం లేదు. మరో వైపు హత్యకేసును చేధించేందుకు మౌజన్ స్వగ్రామం బీహార్ రాష్ట్రంలోని భాగలాపూర్ జిల్లాలోని సుక్‌సేనా కు ఒక పోలీసుప్రత్యేక బృందాన్ని పంపారు. మరోవైపు నగరంలో నాలుగు పోలీసు బృందాలు పనిచేస్తున్నాయి.

మసీదు ఘటనలో నిజాలు నిగ్గు తేల్చాలి

వైఎస్సార్‌సీపీ కో ఆర్డినేటర్ రౌతు డిమాండ్



విలేకర్ల సమావేశంలో రౌతు సూర్యప్రకాశరావు, కడప ఎమ్మెల్యే అంజాద్ బాష, పార్టీ మైనారిటీ నేతలు తదితరులు

దానవాయిపేట:

రాజమహేంద్రవరం లాలాచెరువులోని బత్తిన నగర్ మసీదులో జరిగిన ఘటనపై నిజానిజాలు నిగ్గు తేల్చాలని మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకర్లతో మాట్లాడుతూ మౌజన్ హత్య, మత గ్రంథం ఖురాన్ దహనం చేయడంపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. గతంలో ఆయేషా మీరా హత్య కేసును పక్కదోవ పట్టించినట్టుగా ఈ ఘటనలో ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. ఘటన తర్వాత ముస్లిం సోదరులు సంయమనం పాటించి ఆందరికీ ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. సమావేశంలో కడప ఎమ్మె ల్యే అంజాద్ బాష, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.ఎస్.జి.ఆజమ్, వైఎస్సార్ కడప జిల్లా మైనారిటీస్ చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా, కడప మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్ఎండీ షఫీ, కడప టౌన్ జనరల్ సెక్రటరీ గౌస్ అహ్మద్, అమలాపురం పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖాదర్, రాజమహేంద్రవరం పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ రబ్బాని, నయూమ్ భాయ్, అడ్వకేట్ ఎండీ ఆరీఫ్, సయ్యద్ గౌస్, షేక్ జానీ భాష, ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి, పట్టణ అధికార ప్రతినిధి కానుబోయిన సాగర్ పాల్గొన్నారు.

గ్రంథాలయాల సేవలు మరింత విస్తృతం చేయాలి

బాలాజీచెరువు(కాకినాడసిటీ):

గ్రంథాలయాల సేవలు మరింత విస్తృతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి నల్లమిల్లి వీర్రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఉత్తమ గ్రంథ పాలకుని అవార్డు సాధించిన పి.గన్నవరం మండలం మానేపల్లి శాఖ లైబ్రేరియన్ బి.నాగేంద్రకుమార్‌ను ఆదివారం గ్రంథాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వీర్రెడ్డి మాట్లాడుతూ పాఠకుల కోరిక మేరకు బుక్ డిమాండ్ రిజిస్ట్రార్ ఏర్పాటు చేసి వారికి కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రతి గ్రామంలో పుస్తక నిక్షిప్త కేంద్రాలు (బీడీసీ)లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, నాగేంద్రకుమార్ సేవలు ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఉత్తమ ఉద్యోగులుగా రాణించాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ పొరసంచాలకులు పి.పార్వతి, రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కోన దేవదాసు, జీవీఆర్ఎస్‌హెచ్‌కే వర్మ, సలాది సాయిసత్యనారాయణ, ములంపాకల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.


లేబ్రేరియన్ నాగేంద్రకుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

గ్రంథాలయ ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడిగా సలాది....


సలాది సాయి సత్యనారాయణ

రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడిగా పెద్దాపురం శాఖ గ్రంథాలయ గ్రేడ్–1 లేబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కోన దేవదాసు ఉత్తర్వులు ఆదివారం విడుదలచేశారు. ఈ సందర్భంగా సలాది సాయి సత్యనారాయణను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి,రాష్ట్ర ప్రాంతీయ కార్యదర్శి శ్రీనివాసరావు, తలాటం సూర్యారావు, త్రినాథ్ అభినందించారు.

'నూతన' ఉత్తేజాన్ని నింపుతూ..

- కొత్త సంవత్సరంలో మరిన్ని సంస్కరణలతో ముందుకు..
- 'సాక్షి'తో జిల్లా అధికారులు

అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తా



గడచిన ఏడాది ఇటు ప్రజలు, అటు అధికారులు సుఖసంతోషాలతో గడిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడం, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమలుతో ఆనందంగా గడిచింది. ఈ ఏడాది అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ఇప్పటికే అభివృద్ధి పథకాల్లో భాగంగా నిలచిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం. జిల్లాను అన్ని రంగాలుగా అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని నిలిపేందుకు కృషి చేస్తాం. డాక్టర్ మల్లికార్జున అన్నం, జాయింట్ కలెక్టర్

ఆదర్శవంతంగా పోలీస్ వ్యవస్థ



ఆరునెలలు కాలంలో పోలీసులకు ప్రజలెంతో సహకరించడంతో క్రైమ్ రేటు చాలా వరకు తగ్గించగలిగాం. ఈ ఏడాది కొత్త, కొత్త విధానాలతో ముందుకు వెళ్లి జిల్లాలో క్రైమ్ రేటు తగ్గించడంతో పాటు బెస్ట్ జిల్లాగా నిలిపేందుకు కృషి చేస్తాం. జిల్లాలో ఆదర్శవంతమైన పోలీసు వ్యవస్థను తయారు చేసేందుకు కృషి చేస్తాం. పోలీసు ఉద్యోగం అంటే భారం అనే కాకుండా సంతోషంగా పని చేస్తున్నామన్న ఆనందం ఇటు పోలీసుల్లో, అటు వారి కుటుంబాల్లో కన్పించేలా హ్యాపీ పోలీసింగ్ విధానాన్ని కొనసాగిస్తాం.

విశాల్ గున్ని, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్

ప్రశాంతంగా గడిచింది



గడచిన సంవత్సరం పెద్దగా ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా గడచింది. చిన్నచిన్న సంఘటనలు మినహా పెద్ద సంఘటనలు లేవు. ఇటు పోలీసులు, అటు ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పరిస్థితులు అనుకూలంగా గడిచాయి. ఈ ఏడాదీ అంతా ప్రశాంతంగా ప్రజలంతా మంచి క్రమశిక్షణతో మెలగాలని ఆశిస్తున్నాం. మందు తాగి వాహన నడపవద్దు, వాహనదారులంతా హెల్మెట్‌లు ధరించాలి.

ఎ.ఆర్.దామోదర్, జిల్లా అడిషనల్ పోలీస్‌సూపరింటెండెంట్,

పౌష్టిక రాజమహేంద్రి లక్ష్యం



'పౌష్టిక రాజమహేంద్రవరం' సాధన దిశగా ప్రణాళికలు సిద్ధం చేశాను. ప్రభుత్వ, నగర, పురపాలక పాఠశాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు మంచి పౌష్టికాహారం అందించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 'న్యూట్రీ గార్డెన్స్' ఏర్పాటు చేస్తున్నాం. అంగన్‌వాడీ సెంటర్లను అనుసంధానం చేస్తూ ప్రభుత్వం ఓ యాప్ రూపొందించింది. అందులో కొత్తగా ఓ డివైస్‌ను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టా. డిజిటల్ డివైస్ ద్వారా కేంద్రాల్లో ఉన్న పిల్లల బరువు, ఎత్తును ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తారు. అధికారులు మోనటరింగ్ చేసేందుకు ఈ డివైస్ ఎంతగానో ఉపయోగపడుతుంది. కడియం నర్సరీలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి. ఇతర ప్రాంతాల నుంచి నర్సరీలను చూసేందుకు వచ్చే వారు విడిదికి స్టేహోమ్స్, రిసార్ట్స్, కళాశాల విద్యార్థులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రచించాం. నూతన ఏడాదిలో వీటిని ఆచరణలో పెట్టి లక్ష్యాలు సాధిస్తాం. మరికొన్ని ప్రాజెక్టులు ప్రాథమిక దశలో ఉన్నారు.

– సాయికాంత్ వర్మ, ఐఏఎస్, రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్

గిరిజనుల ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్యం



రంపచోడవరం: ఏజెన్సీలో గిరిజన విద్యార్థులకు పౌష్టికాహారం అందించి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు ప్రధానంగా దృష్టి సారిస్తాం. విద్యాభివృద్ధితో పాటు శిశుమరణాలు నివారణ నూతన సంవత్సరంలో ప్రధాన లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. మౌలిక వసతుల కల్పనలో భాగంగా అన్ని గ్రామాలకు రహదారి, రవాణా సదుపాయం కల్పించడం ప్రధానం అంశంగా కృషి చేస్తా. ఈ ఏడాది ఏజెన్సీలో అన్ని ఆశ్రమ, గురుకుల పాఠశాల్లో విద్యార్థులకు యోగా శిక్షణ కోసం చర్యలు తీసుకుంటాం. ఎత్తిపోతల పథకాల ద్వారా ఏజెన్సీలో ఐదు వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు సిద్ధం చేస్తున్నాం. ఈ ఏడాది రాజవొమ్మంగి మండలంలో మూడు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగు నీరు అందిస్తాం. వై రామవరం ఎగువ ప్రాంతం, మారేడుమిల్లి మండలాల్లోని మారుమూల గ్రామాలకు రోడ్ల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.

– ఏఎస్ దినేష్‌కుమార్, ఐటీడీఏ పీఓ, రంపచోడవరం

ఆలకించే చెవులుంటే నదిలోనే సరిగమలు

'మధురకవి' రసరాజు

రాజమహేంద్రవరం కల్చరల్:

'ఆలకించే చెవులు ఉంటే నదిలో సరిగమలు వినిస్తాయి. అయితే హృదయం ఉన్న చెవులు కావా'లని మధురకవి రసరాజు అన్నారు. ప్రసంగతరంగిణి 27వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సరస్వతీ ఘాట్ కళావేదికపై రసరాజు 'ఊహల పల్లకిలో ఊరేగిన ఆధునిక తెలుగు కవులు' అనే అంశంపై ప్రసంగించారు. 'ఎన్ని కలలు కన్నాయో ఈ పూలు–ఈనాటికి చేరాయి నీ పాదాలు' అనే గేయంతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఆధునిక కవులను తలచుకోవాలంటే ముందుగా తిరుపతి వేంకట కవులను స్మరించుకోవాలని, సౌగంధికా పుష్పాన్ని తేవడానికి వెళుతున్న భీమునికి తోవకు అడ్డంగా పడుకున్న హనుమ కనపడతాడని, హనుమ తోకను కదల్చడానికి భీమసేనుడు ప్రయత్నిస్తే, ఆయన చేతికి తోక తాలూకు రెండు వెంట్రుకలు వచ్చాయని తిరుపతి వేంకట కవులుఒక పద్యంలో వర్ణించారన్నారు. ఒక సందర్భంగా ధనం కోసం రాజుగారి వద్దకు వెళదామనుకుంటే, నాటి భీమసేనుడి చేతికి వచ్చిందే మన చేతికీ ఈ రాజుగారు ఇస్తారని తిరుపతి వేంకట కవుల్లో ఒకరు మరొకర్ని వారిస్తారని అన్నారు. తాను రచించిన రామాయణ కల్పవృక్షానికి జ్ఞానపీఠ అవార్డు వచ్చిందన్న వార్త వినగానే కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ 'ఎన్ని ఉత్తరాలు, ఎన్ని తంతులు వచ్చె–ఒక్క ముక్క లేదు అయోధ్య నుంచి' అని వాపోయారన్నారు. ఆంధ్రపత్రిక, అమృతాంజన్ సంస్థల నిర్వాహకుడు కాశీనాథుని నాగేశ్వరరావు అమృతాంజన్ గురించి ఒక పద్యం కావాలని పత్రికలో ప్రకటించి, ఉత్తమకవితకు రూ.1,116/ పారితోషికాన్ని ప్రకటించారు. 'ఖగేశుండు అమృతభాండము భూమికి తెచ్చువేళ, కలశం నుండి జాలువారిన బిందువులే అమృతాంజన్ అయ్యా'యని ఒక కవి రాశారన్నారు. ముంతాజ్ బేగం మృతికి చక్రవర్తి షాజహాన్ కన్నుల నుంచి జాలువారిన కన్నీరు గడ్డ కడితే, తాజ్ మహల్ అయిందని జాషువా పేర్కొన్నాడన్నారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ ప్రభల సుబ్రహ్మణ్యశర్మ మాట్లాడుతూ కవులందరికీ ఊహలు ఉంటాయని, కొందరు మాత్రమే ఊహల పల్లకిలో ఊరేగగలరని అన్నారు. నిర్వాహకులు రసరాజును సత్కరించారు. ప్రసంగతరంగిణి కార్యదర్శి బత్తుల సాయిబాబు, వ్యవస్థాపకుడు డాక్టర్ కాల్నాధభట్ల సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. డాక్టర్ ఎం.సి.కనకయ్య, ఎస్.ఆర్.పృథ్వీ, జోరాశర్మ, ఆదిత్య విద్యాసంస్థల సంచాలకుడు ఎస్.పి గంగిరెడ్డి తదితరులు హాజరయ్యారు.


ప్రసంగిస్తున్న రసరాజు

ఉసురు తీసిన వివాదం

కొండెవరంలో ఒక వ్యక్తి హత్య


ఏసుబాబు మృతదేహం వద్ద రోదిస్తున్న మృతుని తల్లి

కొత్తపల్లి (పిఠాపురం):

ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో తలెత్తిన వివాదం లో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే.. కొత్తపల్లి మండలం కొండెవరంలో ఆదివారం ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మృతుడి బంధువులు, పోలీసుల కథనం ప్రకారం.. కొండెవరానికి చెందిన కమ్మెల రమేష్ లారీ డ్రైవరుగా పనిచేసేవాడు కొంత కాలం క్రితం ఆయన సొంతంగా లారీ కొనుక్కుని నడుపుకొంటూ జీవనోపాధి పొందుతున్నాడు. అతడి దగ్గర అదే గ్రామానికి చెందిన తోట ఏసుబాబు క్లీనర్‌గా పనిచేసేవాడు. గత కొన్ని నెలల క్రితం ఇద్దరి మధ్య ఆర్థిక విషయాల్లో వివాదం చెలరేగడంతో ఏసుబాబు రమేష్ దగ్గర క్లీనర్ ఉద్యోగం మానేసి వేరేవాళ్ల లారీపై పనిచేస్తున్నాడు. అప్పటి నుంచి పలుమార్లు వివాదం జరగగా ఆదివారం ఉదయం పిఠాపురంలో మరోసారి ఇద్దరి మధ్య వివాదం చెలరేగగా స్థానికులు విడదీసి పంపించేశారు. తిరిగి కొండెవరం వచ్చాక ఒక బ్రాందీ షాపు వద్ద మళ్లీ ఇద్దరు గొడవ పడ్డారు, అక్కడి నుంచి మళ్లీ వచ్చి గ్రామంలో రావిచెట్టు దగ్గర మళ్లీ గొడవ పడ్డారు. ఆ గొడవలో రమేష్ రాయితో ఏసుబాబుపై దాడి చేయగా ఏసుబాబు నుదుటిపై రక్తపుగాయమైంది. ఇద్దరిని విడదీసిన స్థానికులు ఎవరి ఇళ్లకు వారిని పంపించేశారు. అయితే ఆగాయం చిన్నదే అనుకుని ఏసుబాబు భార్య గాయానికి పసుపు రాయగా పడుకుండిపోయాడు. మధ్యాహ్నం మూడుగంటలకు నిద్రపోయిన ఏసుబాబు ఎంతకు లేవకపోవడంతో అనుమానం వచ్చిన మృతుడి భార్య పుష్పారాణి గట్టిగా లేపే ప్రయత్నం చేసింది. లేవకపోవడంతో స్థానికులు వచ్చి చూడగా ఏసుబాబు మృతిచెందినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొత్తపల్లి ఎస్సై సత్యనారాయణ సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇటీవల ఒక పాప జన్మించగా అనారోగ్య కారణంగా ఆస్పత్రుల చుట్టు తిరుగుతున్నామని ఇక తమకు దిక్కెవరని మృతుడి భార్య పుష్పారాణి కన్నీరుమున్నీరవుతోంది. నుదుటిపై తగిలిన గాయం చిన్నదే అనుకుని మద్యం మత్తులో ఉన్నాడు కదా అని కేవలం పసుపు రాసి పడుకోబెట్టడంతో తలకు తగిలిన గాయం వల్ల ఏసుబాబు మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. అదే వెంటనే ఆస్పత్రికి తరలించి ఉంటే ప్రమాదం తప్పి ఉండేదంటున్నారు.


మృతుడు ఏసుబాబు (ఫైల్)

అప్పుల బాధతో ఆత్మహత్య

మలికిపురం(రాజోలు): అప్పుల పాలై మండలంలోని గూడపల్లి గ్రామానికి చెందిన మాదాసు ఏసురత్నం(35) అనే వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలం కొలానపల్లి గ్రామానికి చెందిన ఏసురత్నం కుటుంబం గూడపల్లిలో కూలీ పనులు చేసుకుని జీవిస్తోంది. ఏసురత్నంకు భార్య జ్యోతి, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. శనివారం రాత్రి పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి పడుకున్న ఏసురత్నం వద్ద నుంచి పురుగు మందు వాసన వస్తుండడాన్ని భార్య గమనించింది. చుట్టుపక్కల వారికి విషయం చెప్పింది. వారి సహకారంతో రాజోలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఈ మేరకు భార్య జ్యోతి ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై చైతన్య కుమార్ తెలిపారు. ఆడపిల్లలు కావడంతో కుటుంబ పోషణ భారంగా ఉందని, చనిపోతాననే వాడని, అన్నంత పని చేశాడని భార్య ఫిర్యాదులో పేర్కొన్నట్టు ఎస్సై వివరించారు.

విద్యుదాఘాతానికి యువతి మృతి


మృతి చెందిన దుర్గా భవాని

గొర్రిపూడి(కరప): గ్రామంలో ఆదివారం ఇంటి నిర్మాణంలో ఉన్న గోడలను తడుపుతుండగా విద్యుదాఘాతంతో ఒక యువతి మరణించింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలమేరకు.... కరప మండలం గొర్రిపూడి ఇందిరాకాలనీకి చెందిన దారా దుర్గాభవానీ(23) భర్త వదిలేయడంతో తండ్రి సింహాచలం వద్ద ఉంటోంది. నిర్మాణంలో ఉన్న ఇంటిని నీటితో తడుపుతుండగా విద్యుత్ తీగలు తగలడంతో కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే మరణించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

➡ అర్ధరాత్రి అక్రమ తరలింపు ➡ జాతీయ రహదారి మీదుగా రాకపోకలు ➡ ముడుపులతో బుజ్జగింపులు
➡ ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం ➡ రోజుకు రూ.లక్షల్లో ఆదాయం

మూగజీవాల రోదన


లారీలో తరలిస్తున్న మూగజీవాలు

ఏలేశ్వరం (ప్రత్తిపాడు):

మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్నా పట్టించుకొనే నాథుడు లేడని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా పరిధిలోని తుని నుంచి జాతీయ రహదారి మీదుగా రాజమహేంద్రవరం వరకు ప్రతిరోజు అర్ధరాత్రి వందల సంఖ్యలో మూగజీవాలను(పశువులు) తరలిస్తున్నారు. వాహనాల్లో పరిమితికి మించి పశువులను ఎక్కించడంతో ఊపిరాడక మృత్యువాత పడుతున్నాయి.

కాకినాడ ముఠా అండతో యథేచ్ఛగా మూగజీవాలను తరలిస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంపై పలు ఆరోపణలు వస్తున్నాయి. ఒరిస్సా, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పశువులను లారీలు, వ్యాన్‌లు, కంటెనర్ల ద్వారా అర్ధరాత్రి అర్ధరాత్రి 12 గంటల నుంచి తెలవారుజాము నాలుగు గంటల ప్రాంతంలో హైదరాబాద్, తమిళనాడులోని పలు ప్రాంతాల కబేళాలకు తరలిస్తున్నారు. వీటిని ఆపకుండా ఉండేందుకు ముడుపులు అందుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఎటువంటి ఆటంకం లేకుండా తరలించేందుకు కాకినాడ ముఠాకు వాహనానికి రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు చెల్లిస్తున్నారు. రోజుకు పది నుంచి ఇరవై వరకు వాహనాలు వెళుతుండగా శని, ఆది, సోమవారాల్లో వీటి సంఖ్య 40 నుంచి 50 వరకు ఉంటుందని అంచనా. దీని ప్రకారం కాకినాడ ముఠాకు రోజుకు రూ.లక్షల్లో మామూళ్లు వస్తుండగా వీరు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు నెలవారీ ముడుపులు చెల్లిస్తున్నారు. ముందుగా ముఠా నాయకుడు సాయంత్రం ప్రత్యేక వాహనంపై ఆయా చెక్‌పోస్టుల వద్దకు వెళ్లి ముడుపులు చెల్లిస్తుంటాడు. పోలీసులతో పాటు మార్కెట్ కమిటీలకు ముడుపులు చెల్లిస్తున్నట్టు సమాచారం. దీంతో స్థానికుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వాట్సాప్‌లో ఫోటోలు పంపినా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీలు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.


వాహనంలో పశువులను కాళ్లతో తొక్కుతూ లోడింగ్ చేస్తున్న దృశ్యం

గోశాల పేరు మోసం

మూగజీవాల తరలింపుపై వస్తున్నా ఫిర్యాదులపై అడపాదడపా స్పందించిన పోలీసులు వీటిని స్వాధీనం చేసుకుంటుండగా ముఠాకు చెందిన వ్యక్తులు గోశాలలో సభ్యులుగా ఉన్న వారితో రికమండేషన్ చేయించుకుని పశువులను సొంతం చేసుకుంటున్నారు. వీటిని గొల్లప్రోలు మండలం చేబ్రోలు సమీపంలోని దేవాలయం వద్ద ఉంచి తరువాత వాహనాలపై ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

రూ. లక్షల్లో ఆదాయం

మూగజీవాల తరలింపు ద్వారా రోజుకు రూ.లక్షల్లో ఆదాయం వస్తుందని తెలుస్తోంది. వాహనాన్ని బట్టి సుమారు 20 నుంచి 25 పశువుల వరకు ఎక్కిస్తుండగా ఒక్కొక్క దానిని రూ.10 వేల నుంచి రూ.15 వేలకు కొనుగోలు చేసి కబేళాలకు రెట్టింపు ధరకు అమ్ముతున్నారు.



కోటి ఆశలతో కొత్త ఏడాదిలోకి..

తాడితోట: కోటి ఆశలతో కొత్త ఏడాదిలోకి ప్రజలు అడుగుపెట్టారు. డిసెంబర్ 31 అర్ధ రాత్రి వరకూ చర్చిలు, దేవాలయాల్లో పూజలు జరిగాయి. అర్ధరాత్రి 12 గంటల తర్వాత ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ యువకులు మోటారు సైకిళ్లపై నగర వీధులలో తిరుగుతూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నగరంలోని ఈట్ అండ్ ప్లే రెస్టారెండ్‌లో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. కాగా.. న్యూ ఇయర్ నేపథ్యంలో నగరంలో సందడి నెలకొంది. కేక్‌లు, పూలబొకేలు, గ్రీటింగ్ కార్డుల దుకాణాలు శని, ఆదివారాల్లో కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. పండ్లు, పూల దండల అమ్మకాలు జోరుగా సాగాయి.

– ఫొటోలు : గరగ ప్రసాద్



ఆలకించే చెవులుంటే నదిలోనే సరిగమలు

'మధురకవి' రసరాజు

రాజమహేంద్రవరం కల్చరల్: 'ఆలకించే చెవులు ఉంటే నదిలో సరిగమలు వినిస్తాయి. అయితే హృదయం ఉన్న చెవులు కావా'లని మధురకవి రసరాజు అన్నారు. ప్రసంగతరంగిణి 27వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సరస్వతీ ఘాట్ కళావేదికపై రసరాజు 'ఊహల పల్లకిలో ఊరేగిన ఆధునిక తెలుగు కవులు' అనే అంశంపై ప్రసంగించారు. 'ఎన్ని కలలు కన్నాయో ఈ పూలు-ఈ నాటికి చేరాయి నీ పాదాలు' అనే గేయంతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఆధునిక కవులను తలచుకోవాలంటే ముందుగా తిరుపతి వేంకట కవులను స్మరించుకోవాలని, సౌగంధికా పుష్పాన్ని తేవడానికి వెళుతున్న భీమునికి తోవకు అడ్డంగా పడుకున్న హనుమ కనపడతాడని, హనుమ తోకను కదల్చడానికి భీమసేనుడు ప్రయత్నిస్తే, ఆయన చేతికి తోక తాలూకు రెండు వెంట్రుకలు వచ్చాయని తిరుపతి వేంకట కవులుఒక పద్యంలో వర్ణించారన్నారు. ఒక సందర్భంగా ధనం కోసం రాజుగారి వద్దకు వెళదామనుకుంటే, నాటి భీమసేనుడి చేతికి వచ్చిందే మన చేతికీ ఈ రాజుగారు ఇస్తారని తిరుపతి వేంకట కవుల్లో ఒకరు మరొకర్ని వారిస్తారని అన్నారు. తాను రచించిన రామాయణ కల్పవృక్షానికి జ్ఞానపీఠ అవార్డు వచ్చిందన్న వార్త వినగానే కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ 'ఎన్ని ఉత్తరాలు, ఎన్ని తంతులు వచ్చె-ఒక్క ముక్క లేదు అయోధ్య నుంచి' అని వాపోయారన్నారు. ఆంధ్రపత్రిక, అమృతాంజన్ సంస్థల నిర్వాహకుడు కాశీనాథుని నాగేశ్వరరావు అమృతాంజన్ గురించి ఒక పద్యం కావాలని పత్రికలో ప్రకటించి, ఉత్తమకవితకు రూ.1,116/ పారితోషికాన్ని ప్రకటించారు. 'ఖగేశుండు అమృత భాండము భూమికి తెచ్చువేళ, కలశం నుండి జాలువారిన బిందువులే అమృతాంజన్ అయ్యా'యని ఒక కవి రాశారన్నారు. ముంతాజ్ బేగం మృతికి చక్రవర్తి షాజహాన్ కన్నుల నుంచి జాలువారిన కన్నీరు గడ్డ కడితే, తాజ్‌మహల్ అయిందని జాషువా పేర్కొన్నాడన్నారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ ప్రభల సుబ్రహ్మణ్యశర్మ మాట్లాడుతూ కవులందరికీ ఊహలు ఉంటాయని, కొందరు మాత్రమే ఊహల పల్లకిలో ఊరేగగలరని అన్నారు. నిర్వాహకులు రసరాజును సత్కరించారు. ప్రసంగతరంగిణి కార్యదర్శి బత్తుల సాయిబాబు, వ్యవస్థాపకుడు డాక్టర్ కాల్నాధభట్ల సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. డాక్టర్ ఎం.సి.కనకయ్య, ఎస్.ఆర్.పృథ్వీ, జోరాశర్మ, ఆదిత్య విద్యాసంస్థల సంచాలకుడు ఎస్.పి గంగిరెడ్డి తదితరులు హాజరయ్యారు.



ప్రసంగిస్తున్న రసరాజు





ఉత్సాహంగా హ్యాపీసండే

రాజమహేంద్రవరం సిటీ: పుష్కర్‌ఘాట్ వద్ద ఆదివారం జరిగిన హ్యాపీసండే కార్యక్రమం అలరించింది. కార్యక్రమంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. చిన్నారులు, యువత చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. – ఫొటోలు : గరగ ప్రసాద్







గోరంతలను కొండంతలుగా చెప్పడమే 'అతిశయోక్తి'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా



అమరావతి

సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)

◆ **కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.

2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.

3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.

4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.

5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హారిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

◆ **కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం వినువీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.

2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను. అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.

3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.

4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.

5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.

6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

వ్యాకరణాంశాలు

◆ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. భయపడు = భయము + పడు –పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు –పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు –పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి –అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు –పడ్వాదుల సంధి

◆ **కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. 'నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను' అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.

2. 'నీకివ్వాల్సింది ఏమీలేదు' అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

◆ **కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.

2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. 'భానుప్రకాశ్ ఊరికెళ్లాడు' అని వాళ్లమ్మ చెప్పింది.

3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరనుకుంటున్నారు.

◆ **కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.**

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: విషయాన్ని ఉన్నదాని కంటె ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

◆ **కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

కందం: చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
సమన్వయం: హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

మాతృభావన

ప్రకృతి పదాలు – వికృతి పదాలు

1. రాజ్ఞి – రాణి	2. ఆజ్ఞ – ఆన
3. ఛాయ – చాయ	4. రత్నము – రతనము
5. భక్తి – బత్తి	6. గౌరవము – గారవము
7. బ్రహ్మ – బమ్మ / బొమ్మ	8. పుణ్యము – పున్నెము
9. జ్యోతి – జోతి	10. రాశి – రాసి
11. గృహము – గీము	12. దోషము – దోసము
13. అంబ– అమ్మ	14. భాగ్యము – బాగ్గెము

వ్యుత్పత్త్యర్థాలు

వ్యుత్పత్తి పదం	వ్యుత్పత్తి	అర్థం
1. శివుడు	సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు	ఈశ్వరుడు
2. పతివ్రత	పతిని సేవించడమే వ్రతంగా కలిగినది	సాధ్వి
3. పురంధ్రి	గృహమును ధరించునది	ఇల్లాలు
4. అంగన	శ్రేష్ఠమైన అవయవాలు కలది	స్త్రీ

నానార్థాలు

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

◆ **కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.**

'అనుచున్ జేవురు మీఱు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోన్సలేశున్ జూడన్ ...'
అలంకారం: స్వభావోక్తి
లక్షణం: జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

◆ **కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.**

1.

మ	స	జ	స	త	త	గ
U U U	I I U	I U I	I I U	U U I	U U I	U

ఆయేమీ యొకరా ణివాస మునుబు ణ్యావాస మున్దెచ్చి నా
పద్యం: శార్దూలాం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2.

స	భ	ర	న	మ	య	వ
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U

అనల జ్యోతుల నీపతి వ్రతలఁ బాపాచా రులైడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

◆ **కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.**

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము – సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము – గుణ సంధి
3. స్నిగ్ధాంబుధ = స్నిగ్ధ + అంబుధ – సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం – గుణసంధి
5. గుణౌద్ధత్యం = గుణ + ఔద్ధత్యం – వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి – వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి – ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల – త్రిక సంధి
9. భక్తురాలు = భక్త + ఆలు – రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు – రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు – రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల – లులనల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు – లులనల సంధి
14. సమయాన = సమయము + న – లులనల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం – అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం –అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు – అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము – అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి – అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు – అనునాసిక సంధి

జానపదుని జాబు

◆ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. ఆహాహా = ఆహా + ఆహా – ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి – ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ – ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు – ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ – ప్రాతాది సంధి
6. పూఁదోట = పూవు + తోట – ప్రాతాది సంధి
పూ + తోట – సరళాదేశ సంధి
7. మీఁగడ = మీదు + కడ – ప్రాతాది సంధి
మీ + కడ – సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు – ప్రాతాది సంధి
కెం + తామరలు – సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు – ప్రాతాది సంధి
ప్రా + ఇల్లు – యడాగమ సంధి

◆ **కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.**

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.
2. వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.
3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

◆. **కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1. రామకృష్ణారెడ్డి గురువు. వేంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వేంకటరమణలు గురుశిష్యులు.
2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.
3. హారికకు పాడటమంటే ఆసక్తి. హారికకు వినడమంటే విరక్తి.
జ. హారికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.
4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.
5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

డీఎస్సీ సోషల్ స్టడీస్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
    ఎ) Integrated Watershed Management Programme
    బి) Internal Water Management Programme
    సి) Integrated Water Maintenance Project
    డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
    ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
    సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    ఎ) భూకంప నాభి
    బి) భూకంప అధికేంద్రం
    సి) భూకంప ద్రోణి
    డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
    ఎ) ప్రాథమిక తరంగాలు
    బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
    డి) చర్యశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
    ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
    డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
    ఎ) హిమ సంపాతాలు
    బి) భూపాతాలు
    సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
    డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) అలూషియన్ ద్వీపాలు
    బి) కాకసమ్ పర్వతాలు
    సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
    ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
    బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
    సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
    డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
    ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
    సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
    సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
    ఎ) 800 కి.మీ./గం.
    బి) 500 కి.మీ./గం.
    సి) 1000 కి.మీ./గం.
    డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
    ఎ) ఇవా (హవాయి)
    బి) హోనోలులు (హవాయి)
    సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
    ఎ) 2005 బి) 2006
    సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    ఎ) హైదరాబాద్ బి) చెన్నై
    సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
    ఎ) సహాయక చర్యలు చేపట్టడం
    బి) నియంత్రణ
    సి) పునరావాసం కల్పించడం
    డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
    ఎ) కేంద్ర హోం మంత్రి
    బి) కేంద్ర రక్షణ మంత్రి
    సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
    డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) ప్రమాదకరమైన పక్షి
    బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
    డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
    ఎ) 100 బి) 1000
    సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
    ఎ) కత్రినా బి) టిప్
    సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
    ఎ) భూకంపం బి) సునామీ
    సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
    సి) భయంకరమైన ఉరుము
    డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
    ఎ) 100 పైన బి) 200 పైన
    సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
    ఎ) సునామీ బి) భూపాతం
    సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
    ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
    సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) భూసహజ ప్రకంపనలు
    బి) అటవీ నిర్మూలన
    సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
    ఎ) 2000-2010 బి) 1990-2000
    సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
    ఎ) ఎట్నా బి) క్రాకటోవా
    సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
    ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
    సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యదరా సముద్రపు ద్వీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
    ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
    సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
    ఎ) ఢాకా బి) కొలంబో
    సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
    ఎ) యూఎన్‌వో
    బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
    సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
    డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
    ఎ) ఉపశమన చర్యలు
    బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
    డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి 2) డి 3) ఎ 4) డి 5) ఎ
6) డి 7) డి 8) బి 9) డి 10) ఎ
11) బి 12) ఎ 13) ఎ 14) డి 15) సి
16) ఎ 17) డి 18) బి 19) డి 20) బి
21) బి 22) ఎ 23) బి 24) ఎ 25) సి
26) బి 27) డి 28) సి 29) ఎ 30) సి
31) బి 32) డి 33) డి 34) డి 35) సి
36) ఎ 37) బి 38) ఎ 39) ఎ 40) బి
41) డి 42) సి 43) బి


గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ

అంకెలు కలపండి రంగులు వేయండి



నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?

గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.




సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి





లెక్కించండి జవాబు: 28

వన్‌కాయే ఓ కిలో



తుని: సాధారణంగా నీలి వంకాయలు కిలోకు 10 నుంచి 15 వరకు తూగుతాయి. స్థానిక రైతు బజారులో ప్రస్తుతం అమ్ముతున్న నీలి వంకాయలు కిలోకి రెండు లేక మూడు మాత్రమే తూగుతున్నాయి. ఈ భారీ వంకాయలు బెంగళూరు నుంచి దిగుమతి అవుతున్నాయి. వంకాయలను చూసిన ప్రజలు ఔరా అని ముక్కున వేలాసుకుంటున్నారు. ఇది హైబ్రీడ్ వంగడమని, ఒక్కో కాయ కిలో వరకు కూడా పెరుగుతుందని ఉద్యానశాఖ అధికారి రమేష్ తెలిపారు.

నవ వత్సరానికి నవ్యమైన స్వాగతం



నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కవలలు

అనపర్తి: ఆ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను వినూత్నంగా నిర్వహించారు. ఏడుగురు కవలల (14 మంది) తో కేక్ కట్ చేయించి, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సాధారణంగా నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ వినూత్నంగా జరుపుకొనేందుకు ప్రయత్నిస్తారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో ఆ సందడి ఇక చెప్పనక్కరలేదు. అయితే స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నల్లమిల్లి సత్తిరెడ్డి తమ పాఠశాలలోని 7గురు కవల విద్యార్థులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకను జరిపించారు. ఒక్కో కవలల జంట ఒకే రకమైన దుస్తులు ధరించడం వేడుకకు మరింత వన్నె తెచ్చింది.

మెగా మాగ



మలికిపురం (రాజోలు): సముద్రం, నదులు, ఉప్పుటేరులలో లభించే అరుదైన చేప మాగ. దీని రుచి అమోఘమని మాంసాహారులు లొట్టలు వేస్తూ చెపుతుంటారు. 9 కిలోల 'మెగా' మాగ చేపను మత్స్యకారులు ఆదివారం మలికిపురం మార్కెట్‌కి తెచ్చారు. దీన్ని కొందరు రూ.7 వేలకు కొని వాటాలు వేసుకున్నారు.

రెవెన్యూ క్రీడల్లో కోనసీమ ఉద్యోగుల సత్తా

ఆల్ రౌండ్ చాంపియన్ అమలాపురం డివిజన్



ఆల్ రౌండ్ చాంపియన్లయిన అమలాపురం డివిజన్ రెవెన్యూ ఉద్యోగులతో కలెక్టర్ కార్తికేయ మిశ్రా

అమలాపురం: జిల్లా రెవెన్యూ క్రీడల్లో అమలాపురం డివిజన్ ఉద్యోగులు సత్తా చాటి ఆల్ రౌండ్ చాంపియన్ షిప్ సాధించారు. కాకినాడలో ముగిసిన క్రీడా సంరంభంలో అమలాపురం డివిజన్ ఉద్యోగులు కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్, రన్నింగ్, షాట్ పుట్ తదితర క్రీడల్లో ప్రథమ స్థానం సాధించి, జిల్లాలోని మిగిలిన డివిజన్ల కంటే ముందంజలో నిలిచారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ప్రభుత్వ ఫైనాన్స్ సెక్రటరీ రవిచంద్ర, ఐఏఎస్ అధికారి మన్‌మోహనసింగ్‌ల చేతుల మీదుగా డివిజన్ రెవెన్యూ క్రీడా ఉద్యోగుల తరపున రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వీఎస్ దివాకర్, అమలాపురం, అల్లవరం తహసీల్దార్లు బేబీ జ్ఞానాంబ, వడ్డి సత్యవతి, అమలాపురం తాలూకా ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు కేశవదాసు రాంబాబు బహుమతులు అందుకున్నారు. ఆల్ రౌండ్ చాంపియన్ సాధించిన డివిజన్ రెవెన్యూ ఉద్యోగులను జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.త్రినాథరావు, రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, అమలాపురం ఆర్డీవో బి.వెంకటరమణ అభినందించారు.

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra



నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.

కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె